# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## ధరణిని రద్దు చేస్తే దళారులొస్తరు..

నర్మెట, నవంబర్ 28 : ఒక్క రోజులోనే భూమి రిజిస్ట్రేషన్ మార్పిడితో రైతులకు మేలు చేస్తున్న ధరణిని రద్దు చేస్తే మళ్లీ దళారుల వ్యవస్థే ఏర్పడుతుంది. భూ రికార్డుల్లో పూర్వ వివరాలు పెట్టి ధరణి రద్దు చేస్తామని చెబుతున్న కాంగ్రెస్‌కు రైతులే బుద్ధి చెబుతారు. ధరణి రద్దు చేస్తే భూమి రిజిస్ట్రేషన్లలో చాలా అవకతవకలు జరుగుతాయి. రైతులు అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. రిజిస్ట్రేషన్ కావాలంటే రెండు, మూడు నెలలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. పదేళ్ల క్రితం తహసీల్దార్ ఆఫీసులో ఇదే సమస్యపై నెలల తరబడి సమయం పట్టేది. వీఆర్వోలు, ఇతర రెవెన్యూ అధికారులు రోజుల తరబడి రైతులను నానా ఇబ్బందులకు గురిచేసేది. అవినీతికి తోడు దళారులతో రైతులు సమస్యలు ఎదుర్కొనేది. సీఎం కేసీఆర్ దీనిని సమూలంగా మార్చారు. ధరణి తేవడంతో రిజిస్ట్రేషన్లు సులభంగా అవుతున్నాయి. ధరణిని కొనసాగించాల్సిందే. కేసీఆర్‌కే మా అందరి మద్దతు ఉంటుంది.

**–ఎర్ర కుమార్, రైతు వెల్దండ, నర్మెట**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

## ‘ధరణి’తోనే భూములకు భద్రత

**చిలువేరు ఎల్లయ్య, రైతు,పాలకుర్తి**



పాలకుర్తి, నవంబర్ 28 : నాకు పొలం 27గుంటల చెలుకతోపాటు మూడున్నర ఎకరాల భూమి ఉంది అందులో పత్తితోపాటు వరి సాగు చేసుకుంటున్నాను. ధరణి ఉండబట్టే భూములు పక్కాగా ఉన్నాయి. పాత వ్యవస్థను తీసుకు రావడమంటే మళ్లీ పట్వారీ వ్యవస్థను ఆహ్వానించడమే. ఒక రైతు భూములను మరో రైతు పేరిట రాసి కొట్లాటలు పెట్టడమే. ఇలా మళ్లీ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుంది. తెలంగాణ వచ్చిన తర్వాతనే మా రైతుల జీవితాలు బాగుపడ్డాయి. ముఖాలు తెల్లబడుతున్నాయి. నేను చూసిన కాని నుంచి ఇంత మంచిగా రైతుల గురించి ఆలోచన చేసే నాయకుడు కేసీఆర్ ఒక్కరే తప్ప మరొక్కరు లేరు. గతంలో పాలించిన వారు భూముల లొల్లి పంచాయతీలు ఆవసరమైతే పెద్ద మనుషులు వద్దకు వెళ్లి డిపాజిట్లు పెట్టి భూముల కోసం ఏళ్ల తరబడి తిరగాల్సి వచ్చేది. అధికారుల వద్దకు వెళ్లి భూముల గురించి చెబితే మాకు తెలియదు మీరే మాట్లాడుకోండని చెప్పేవారు. సీఎం కేసీఆర్ వచ్చిన తరువాత ధరణి తెచ్చి రైతుల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారం చూపారు. దరణితో భూముల రిజిస్ట్రేషన్‌లు సులువుగా అవుతున్నాయి. పహాణీ, వన్‌బీ కోసం పట్వారీలు, ఆఫీసుల చుట్టూ తిరుగుడు తప్పింది. మీ సేవలోనే రూ.10 ఇస్తే భూమి కాగితాలు ఇస్తున్నారు. ధరణి పోతే మళ్లీ దళారులు వస్తరు. మా లాంటి పేద రైతులకు కష్టాలే మిగులుతాయి. ధరణికే మా పూర్తి మద్దతు ఇస్తాం. గతంలో కరెంటు ఎప్పుడొస్తదా అని పొలం కాడనే ఉండి ఎదురు చూసేటోళ్లం. తెలంగాణ వచ్చినంక అటువంటి కష్టాలు లేకుండా పోయినయ్. కేసీఆర్ సార్ 24గంటల కరెంటు ఇస్తుండడంతో పొలానికి నీళ్లు ఎప్పుడు కావాలంటే అప్పుడు పెడుతున్నాం. రంది లేకుండా ఉన్నాం.



## ఆర్థికంగా ఎదుగుతున్నం..

తరిగొప్పుల, నవంబర్ 28 : సీఎం కేసీఆర్ కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చారు. వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నాయీబ్రాహ్మణులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తూ వారు ఆర్థికంగా ఎదిగేలా చర్యలు తీసుకుంటున్నరు. పెరిగిన అద్దెలు, కరెంట్ బిల్లులతో గతంలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యాం. కరెంట్ బిల్లులు చూస్తేనే భయపడాల్సి వచ్చేది. ప్రస్తుతం తెలంగాణ సర్కారు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తుండడం మాకు సంతోషంగా ఉంది. మా జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సారుకే నాతోపాటు నాయీబ్రాహ్మణుల మద్దతు.

**–గజ్వేల్ జంపన్న, నాయీబ్రాహ్మణ సంఘం, తరిగొప్పుల**

## కాంగ్రెస్ వద్దు.. 3 గంటల కరెంటూ వద్దు..



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 28 : కాంగ్రెస్ వద్దూ.. మూడు గంటల కరెంటూ వద్దు.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంటే కావాలె. తెలంగాణ రాక ముందు లెక్క ఇంటికాడ పిల్లలను వదిలిపెట్టి పోయి బాయికాడ పండుడు లేదు. బాయికాడ పాము కర్తదో, తేలు కర్తదో, ఏ గుడ్డేలుగు వత్తదోనని భయం భయంగా బతుకుడు లేదు. ఉన్న భూమిలో నాలుగు గింజలు పండించుకుని, అప్పుల పాలు కాకుండా అందరం కలిసి నాలుగు మెతుకులు తింటూ సంతోషంగా ఉంటున్నం. గింత మంచిగా ఉన్న మేము కాంగ్రెసోళ్లు ఓటు ఎందుకు ఎయ్యాలే.. ఆ మూడు గంటల కరెంట్‌తో ఎందుకు ఇబ్బంది పడాలే, మాకు ఆ కాంగ్రెస్ వద్దు, ఆ మూడు గంటల కరెంటూ వద్దు.. మా రైతులకు నీళ్లు కావాలే, ఇప్పటిలాగే 24 గంటలు వ్యవసాయానికి కరెంట్ కావాలే, సీఎం కేసీఆర్ సారే కావాలి.

**.–శాగ కొమురయ్య, రైతు, చాగల్లు**



## 3 గంటల కరెంట్‌తో రైతుకు కన్నీరే..

చిల్పూరు, నవంబర్ 28 : వ్యవసాయానికి 3 గంటల కరెంట్ ఇస్తే రైతులు పంటలు వేయడం మానుకోవాల్సి వస్తది. ఆ కరెంట్‌తో రైతులకు కన్నీరు తప్ప మిగిలేదేమి ఉండదు. 3 గంటలంటే 5 హెచ్‌పీ మోటరు పెట్టాలి. రైతులందరూ ఒకే సారి మోటర్ అన్ చేస్తే లోడ్ ఎక్కువై మోటర్లు, ట్రాన్స్‌ఫార్మార్లు కాలిపోతయ్. సీఎం కేసీఆర్ 24 గంటల ఉతిత కరెంట్‌తో వ్యవసాయం చేసుకొని హాయిగా జీవితం వెళ్లదీసుకుంటున్నం. మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు మళ్లీ తప్పవు. 3 గంటల కరెంట్‌తో పంటలు పండించలేం, కాంగ్రెస్ మాటలు నమ్మడానికి మేము తిక్కోళ్లం కాదు. మా బతుకులు బాగు చేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అందుకే బీఆర్‌ఎస్ వెంటే ఉంటాం.

**–గాలి ప్రవీణ్, రైతు, కొండపూర్,చిల్పూరు మండలం**

## రైతులను ఆగం చేసేందుకు కొందరు కుట్రలు



నర్మెట, నవంబర్ 28 : సీఎం కేసీఆర్ ముందుచూపుతో రైతులకు ఇప్పుడు పంటలకు పుష్కలంగా కరెంట్ అందుతుంది. స్టాటర్ ఎప్పుడు ఒత్తితే అప్పుడు మోటర్లు నీళ్లు పోస్తున్నాయి. 24 గంటల కరెంట్‌తో ఎప్పుడు వీలు అయితే అప్పుడు మోటర్లు ఆన్ చేస్తున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలిపోవడం లేదు. అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంట్ ఇస్తామని కాంగ్రెసోళ్లు చెప్పడం సరి కాదు. అందరూ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టి, అందరూ ఒక్కసారి ఆన్‌చేస్తే ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా మిగలదు. అన్నీ కాలిపోతయ్. కాంగ్రెస్ నాయకుల మాటలు వింటుంటే రైతులను ఆగం చేసే కుట్రలు పనుతున్నట్లు ఉంది. వారేదో కిరికిరి పెట్టాలని చూస్తున్నరు. కాంగ్రెస్ మాటలను ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. మళ్లీ బీఆర్‌ఎస్ సర్కారే వస్తుంది. రైతులందరూ సీఎం కేసీఆర్ సార్‌కే అండగా ఉన్నరు.

**–కంతి చిరంజీవి, రైతు వెల్దండ, నర్మెట**

## ఓట్లు దండుకోవడానికి రేవంత్‌రెడ్డి పూటకో మాట

చిల్పూరు, నవంబర్ 28 : రేవంత్‌రెడ్డి ఓట్లు దండుకోవడానికే పూటకో మాట మాట్లాడుతున్నడు. కౌలు రైతులకు, అనుభవదారులకు ప్రత్యేక కాలం ఏర్పాటు చేస్తామని చెబుతూనే రైతుబంధు అసలు యాజమానికి వస్తే కౌలు రైతుకు రాదంటున్నరు. కొన్ని రోజులు ముందు కౌలు రైతులకు రైతుబంధు ఇచ్చేలా చర్యలు తీసుకుంటమని చెప్పిండ్రు, ఇప్పుడేమో ఒకరికి వస్తే ఒకరికి రాదంటున్నారు. రైతుల ఓట్లు దండుకోవడానికి అవగాహన లేకుండా నోటికొచ్చింది మాట్లాడుతున్నరు. ఎన్నికలు జరగలే, కాంగ్రెసోళ్లు గెలావనే లేదు. పూటకోమాట చెబుతున్నరు. ప్రజలు వారి మాటలు నమ్మి ఓటేస్తే అగం కావాల్సిందే. రైతుబంధు భూ యజమానికి వస్తే కౌలు రైతుకు రాదని మాకు తె లుసు. అలాంటప్పుడు కౌలు రైతులను మభ్యపెట్టడం ఎందుకు.. పోయేకాలం వచ్చినప్పుడు ఇట్లనే మాట్లాడుతరు. ఎవరెన్ని కుట్రలు చేసినా మళ్లీ బీఆర్‌ఎస్ సర్కారే వస్తుంది.

**–బోగం శ్రీనివాస్, రైతు, మల్కాపూర్, చిల్పూరు మండలం**



## ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే..



రఘునాథపల్లి, నవంబర్ 28 : రైతుబంధును భూయజమానికి లేదా.. కౌలుదారుల్లో ఒక్కరికే ఇస్తామని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో.. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని మరోసారి స్పష్టమైంది. వారికి రైతులపై ఎలాంటి ప్రేమలేదు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే మ్యానిఫెస్టో పేరుతో ప్రజలు, రైతులను మోసం చేస్తున్నరు. ప్రజలను ఇబ్బందులకు పెట్టాలని చూసే కాంగ్రెసోళ్లు మాకు వద్దే.. వద్దూ రైతులకు అండగా ఉంటున్న బీఆర్‌ఎస్ వెంటే ఉంటూ బీఆర్‌ఎస్‌ను గెలిపించుకొని మూడోసారి సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుంటం.

**–పెండ్లి మల్లారెడ్డివెల్ది, రైతు, వెల్ది మాజీ సర్పంచ్**